# PHYSICS - CONFERNCE (2021 - 2022)

సంగీత ప్రియులకు అత్యంత బాధా కరమన్నారు.

## భౌతిక శాస్త్ర పరిశోధనలపై సదస్సు

**నవతెలంగాణ -కల్చరల్**

ప్రభుత్వ సిటీ కళాశాల, భౌతిక శాస్త్ర విభాగం, అతి సూక్ష్మ పదార్థాలపై జరుగుతున్న పరిశోధనలపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కళాశాల విద్యాశాఖ సంచాలకులు రాజేందర్ సింగ్ మాట్లాడుతూ, అతి సూక్ష్మ పదార్థాలు మానవుల అవసరాలను తీర్చడం లో ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ పరిశోధనల వలన భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే మరిన్ని నూతన ఆవిష్కరణలు జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్ మాట్లాడుతూ నానో టెక్నాలజీ, భౌతికశాస్త్రంలో వస్తున్న అధునాతనమనీ, అన్ని శాస్త్రీయ రంగాలను ప్రభావితం చేస్తున్న ఇటువంటి ఆధునిక పరిజ్ఞానంతో అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నందుకు భౌతికశాస్త్ర విభాగ అధ్యాపకులను అభినందించారు. అంతర్జాల వేదిక నుంచి అమెరికాలోని అలబామా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ.గ్యారీ మాంకీ ముఖ్య వక్తగా హాజరై అతి సూక్ష్మ పదార్థాలలో జరుగుతున్న ప్రస్తుత పరిశోధనలను కూలంకషంగా వివరించారు. ఐఐటి, హైదరాబాద్ సహాయ ఆచార్యులుడాక్టర్ సూర్య నారాయణ కంప్యూటర్‌లో అతి సూక్ష్మ పదార్థాల ఉపయోగాలను వివరించారు. జర్మనీకి చెందిన డా.నఫీసా, ఐఐటి గౌహతి నుంచి డా.సాము వంటి నిష్ణాతులు అతిసూక్ష్మ పదార్థాల ఉపయోగాలపై ప్రసంగించారు. ఈ సరస్సుకు భౌతిక శాస్త్రం విభాగం అధిపతి డా.నైన వినోదిని కన్వీనర్‌గా, డా.పర్వతాలు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నిర్వహించేరు.వాసుదేవ రెడ్డి, డా.చిన్ని కృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల అధ్యాపకులు, విద్యార్థులు జూమ్ మరియు యూట్యూబ్ మాధ్యమాల ద్వారా హాజరయ్యారు.

నవతెలంగాణ Fri, 25 March 2022
https://epaper.navatelangana.com/c/67025558

## సిటీ కాలేజీలో అంతర్జాతీయ సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న రాజేందర్ సింగ్

**చార్మినార్, మార్చి 24(ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ సిటీ కళాశాల, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతి సూక్ష్మ పదార్థాల పరిశోధనలపై అంతర్జాతీయ సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కళాశాల విద్యాశాఖ సంచాలకులు రాజేందర్ సింగ్ మాట్లాడుతూ, అతి సూక్ష్మ పదార్థాలు మానవుల అవసరాలను తీర్చడంలో ఎంతో ఉపయోగపడుతున్నాయని, అన్ని విభాగాలలో ఈ పరిజ్ఞానాన్ని అనువదించేలా పరిశోధనలు జరగాలన్నారు. ఈ పరిశోధనల వలన భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే మరిన్ని నూతన ఆవిష్కరణలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. బాల బాస్కర్ మాట్లాడుతూ నానో టెక్నాలజీ అనేది భౌతికశాస్త్రంలో వస్తున్న అధునాతనమనీ, అన్ని శాస్త్రీయ రంగాలను ప్రభావితం చేస్తున్న ఇటువంటి ఆధునిక పరిజ్ఞానంతో అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నందుకు భౌతికశాస్త్ర విభాగ అధ్యాపకులను అభినందించారు. అమెరికాలోని అలబామా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ. గ్యారీ మాంకీ ముఖ్య వక్తగా హాజరై అతి సూక్ష్మ పదార్థాలలో జరుగుతున్న ప్రస్తుత పరిశోధనలను కులంకుషంగా వివరించారు. ఐఐటీ, హైదరాబాద్ సహాయ ఆచార్యులు డా.జే.సూర్యనారాయణ కంప్యూటర్‌లో అతి సూక్ష్మ పదార్థాల ఉపయోగాలను వివరించారు. జర్మనీకి చెందిన డా.నఫీసా, ఐఐటీ గౌహతి నుంచి డా.సాము వంటి నిష్ణాతులు అతిసూక్ష్మ పదార్థాల ఉపయోగాలపై ప్రసంగించారు. ఈ సరస్సుకు భౌతిక శాస్త్రం విభాగం అధిపతి డా. నైన వినోదిని కన్వీనర్‌గా, డా.పర్వతాలు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నిర్వహించిన ఈ సదస్సులో డా.వాసుదేవ రెడ్డి, డా.చిన్ని కృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల అధ్యాపకులు, విద్యార్థులు జూమ్ మరియు యూట్యూబ్ మాధ్యమాల ద్వారా హాజరయ్యారు. ఈ సదస్సు అధ్యాపకుల, పరిశోధకుల భవిష్యత్తు పరిశోధనలకు ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## భవిష్యత్ నానో టెక్నాలజీదే

**తెలంగాణ కళాశాల విద్యా సంచాలకుడు రాజేందర్‌సింగ్**

చార్మినార్, మార్చి 24 : భవిష్యత్ నానో టెక్నాలజీదే పైచేయిగా నిలుస్తుందని తెలంగాణ కళాశాల విద్యా సంచాలకుడు రాజేందర్‌సింగ్ తెలిపారు. గురువారం సిటీ కాలేజీ భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అతి సూక్ష్మ పదార్థాలపై జరుతున్న పరిశోధనపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. నానో టెక్నాలజీ మానవ అవసరాలను తీర్చడంలో ఎంతో మెరుగైన ఫలితాలను, ఉపయోగాలను అందిస్తున్నాయని తెలిపారు. అన్ని విభాగాల్లో నానో టెక్నాలజీ పరిజ్ఞానాన్ని అనువదించేలా పరిశోధనలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. నానో టెక్నాలజీ పరిశోధనల వల్ల భవిష్యత్‌లో మానవాళికి ఉపయోగపడే మరిన్ని నూతన ఆవిష్కరణలు రానున్నాయని తెలిపారు. నానో టెక్నాలజీలో వస్తున్న అధునాతనమైన పరిశోధనలు భౌతిక, శాస్త్రీయ రంగాలను



నానో టెక్నాలజీ సదస్సులో మాట్లాడుతున్న కళాశాల విద్యా సంచాలకుడు రాజేందర్‌సింగ్

మరింత ప్రభావితం చేస్తున్నాయని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తెలిపారు. సిటీ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు అమెరికాలోని అలబామా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ గ్యారీ మాంకీతో పాటు జర్మనీకి చెందిన డాక్టర్ నఫీసా, ఐఐటీ గౌహతి నుంచి సాము, నైనా వినోదిని, డాక్టర్ పర్వతాలు, వాసుదేవరెడ్డి, చిన్ని కృష్ణ, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అతిసూక్ష్మ పదార్థాలపై పరిశోధనలు జరగాలి



ప్రసంగిస్తున్న రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంచాలకుడు రాజేందర్‌సింగ్

చార్మినార్, న్యూస్‌టుడే: అతి సూక్ష్మ పదార్థాలపై మరిన్ని పరిశోధనలు జరగాలని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంచాలకుడు రాజేందర్ సింగ్ పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ సిటీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిసూక్ష్మ పదార్థాలు(స్మార్ట్ నానో మెటీరియల్స్)పై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథి రాజేందర్‌సింగ్ మాట్లాడుతూ.. సూక్ష్మ పదార్థాలపై విస్తృతంగా కొనసాగే పరిశోధనలతో భవిష్యత్తులో మానవాళికి ఉపయోగకరమైన మరిన్ని నూతన ఆవిష్కరణలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అలాబామా విశ్వవిద్యాయలం ప్రొఫెసర్ గాయరీ మాంకీ, జర్మనీకి చెందిన డా. నఫీసా, ఐఐటీ గౌహతీకి చెందిన డా. సాము, ఐఐటీ హైదరాబాద్ సహాయ ఆచార్యుడు డా. జె. సూర్యనారాయణ, ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. బాలభాస్కర్ తదితరులు మాట్లాడారు.

## మరిన్ని నూతన ఆవిష్కరణలు అవసరం



మాట్లాడుతున్న రాజేందర్‌సింగ్

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో గురువారం భౌతికశాస్త్ర విభాగం, అతి సూక్ష్మ పదార్థాలపై జరుగుతున్న పరిశోధనలపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కళాశాల విద్యాశాఖ సంచాలకులు రాజేందర్ సింగ్ మాట్లాడుతూ.. అతి సూక్ష్మ పదార్థాలు మానవుల అవసరాలను తీర్చడంలో ఎంతో ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. ఈ పరిశోధనలతో భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే మరిన్ని నూతన ఆవిష్కరణలు జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్, ఐఐటీ హైదరాబాద్ సహాయ ఆచార్యులు డాక్టర్ జె.సూర్యనారాయణ, డాక్టర్ నఫీసా, డాక్టర్ సాము, డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ చిన్ని కృష్ణ తదితరులు మాట్లాడారు.

సాక్షి హైదరాబాద్ Fri, 25 March 2022 https://epaper.sakshi.com